www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 2 మార్చి 2024

5

చిత్తూరు

రూ.20.54కోట్లతో 'దీవెన'

- 29,407మంది లబ్ధిదారులకు నిధులు విడుదల

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: అక్టోబర్–డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించి 'జగనన్న విద్యా దీవెన' నిధులును ప్రభుత్వం అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసినట్లు కలెక్టర్ ఎస్.షన్మోహన్ తెలిపారు. శుక్రవారం కృష్ణాజిల్లా పామర్రు నుండి ఈ నిధుల విడుదలకు సంబంధించి బటన్ నొక్కారు. జిల్లా సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యక్రమానికి ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు, కలెక్టర్ ఎస్.షన్మోహన్ తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 32,427మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ 29,407మంది తల్లుల ఖాతాలకు రూ.20,54,29,471 జమ చేస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్రాన్ని నిలువునా ముంచారు..!

న్యాయ సాధన సభలో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, ఆప్

బిజెపికి ప్రత్యేక హోదా ఇవ్వాలని లేదు

ఫ్యాన్లు, సైకిళ్లు బయట పడేయండి

రూ.12 లక్షల కోట్లు నష్టపోయాం

నారాయణ, సిపిఐ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ప్రత్యేక హోదా ఇస్తామని నమ్మబలికి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిలువునా ముంచేసిందని, గడిచిన 10 ఏళ్లలో విభజింపబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 12 లక్షల కోట్ల విలువ గల ప్రయోజనాలను కోల్పోయిందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి అన్నారు. బిజెపికి తొత్తులుగా వ్యవహరిస్తున్న వైసిపి, టిడిపి ఫ్యాన్లు, సైకిళ్లను ఊరి బయట పడేయాలని సభ పిలుపునిచ్చింది. బిజెపితో వైసిపి టిడిపి ట్రై యాంగిల్ లవ్ స్టోరీ నడుపుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక హోదా పదేళ్ల పాటు ఇస్తామని డిక్లరేషన్ ప్రకటించింది. శుక్రవారం తిరుపతి తారకరామా స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక హెూదా డిక్లరేషన్ న్యాయ సాధన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వడానికి కట్టుబడి ఉందన్నారు. 2014లో ఇదే మైదానంలో ఏర్పాటు చేసిన వేదికపై ఆనాటి ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉన్న నరేంద్ర మోడీ నేడు ప్రధానమంత్రిగా కొనసాగుతున్నా ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వడానికి బిజెపికి ఇష్టం లేదని తేటతెల్లమైపోయిందన్నారు. ప్రత్యేక హెూదా ఇచ్చే కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే రాహుల్ గాంధీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వడానికి కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకం చేస్తానని ప్రకటించారన్నారు. తల్లి లాంటి ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా ఇవ్వకుండా పదేళ్లుగా చంపుతున్నారని, మూకుమ్మడి రాజీనామాలు చేస్తే ప్రత్యేక హెూదా ఎందుకు రాదు అన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి ప్రత్యేక హెూదా కోసం ఏమి పోరాటాలు చేశారో చెప్పాలన్నారు. తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు రెండు బిజెపితో అంతర్గత పొత్తు కలిగినవేనని తేల్చి చెప్పారు. బిజెపి ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుకూ ఈ రెండు పార్టీలు పరోక్షంగా సహకారం అందించాయన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఇందిరమ్మ అభయ హస్తం ద్వారా ప్రతి పేద కుటుంబానికి 5 వేల రూపాయలు ఇచ్చే గ్యారెంటీ స్కీమును ఇప్పటికే ప్రకటించామన్నారు.

ఏఐసిసి కార్యదర్శి సచిన్ పైలట్ మాట్లాడుతూ విభజింపబడ్డ ఆంధ్రప్రదేశ్ కు మంచి ప్రయోజనాలు చేకూరాలనే లక్ష్యంతో బుందేల్ఖండ్ తరహాలో సాయం, వెనుకబడిన రాయలసీమకు ప్రత్యేక నిధుల కేటాయింపు వంటి అంశాలతో విభజన చట్టాన్ని రూపొందించి, ఆర్థిక కమిషన్ కు పంపించామన్నారు. విభజన చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం పదేళ్లు గడిచినా కుంటి సాకులు చెబుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వలేదన్నారు. గడిచిన 10 ఏళ్లలో ఇప్పటివరకు కార్పొరేట్లకు అండగా నిలుస్తూ వారికి రాయితీలు ఇస్తున్నారే గాని దేశంలోని రైతులకు, నిరుద్యోగులకు, గిరిజనులకు ఎటువంటి ప్రయోజకర పాలసీలను బిజెపి సర్కార్ తీసుకురాలేదన్నారు. మాజీ శాసనసభ్యులు, సిపిఎం నేత ఎంఎ గఫూర్ మాట్లాడుతూ ప్రత్యేక హెూదా కోసం ఇండియా కూటమిలో చేరామని, ప్రత్యేక హెూదా కోసం ఏ పోరాటానికైనా కలిసి వస్తామన్నారు. ప్రధాని మోడీ తిరుపతి దేవుని సన్నిధిలో ఇచ్చిన మాటను తప్పి ఆ మూడు నామాలవాడికే పంగనామాలు పెట్టిన మోసగాడన్నారు. బిజెపి మతాన్ని ఆయుధంగా చేసుకుని విద్వేషాలను రెచ్చగొడుతూ దేశ విచ్ఛిన్నానికి పాటుపడుతోందన్నారు. సిపిఐ జాతీయ నాయకులు నారాయణ మాట్లాడుతూ ఫ్యాను, సైకిల్ ను ఊరి బయట పడేయాలని అన్నారు. కేంద్ర హెూం మంత్రిగా ఉన్న అమిత్ షా ఒక హత్య కేసు నుండి బయట పడడానికి 12 మందిని చంపాడని ఆరోపించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి బొమ్మతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి నేడు ఆయన ఫోటోనే కనుమరుగు చేశాడన్నారు. అధికారం కోసం వాడుకుని వదిలేయడం వైసిపి, టిడిపి పార్టీలకు పరిపాటిగా మారిపోయిందన్నారు. మాజీ ఎంపీ చింతామోహన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక హెూదా ఇవ్వడానికి సిద్ధంగా ఉందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తిరుపతి రాజధానిగా అవ్వాలని ఆకాంక్షించారు. ప్రత్యేక హెూదా డిక్లరేషన్ న్యాయ సాధన సభకు వేల సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ సభలో కాంగ్రెస్ నాయకులు కనుమూరి బాపిరాజు, గిడుగు రుద్రరాజు, రఘువీరా రెడ్డి, జెడి శీలం, పల్లం రాజు, రాకేష్, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగ అధ్యక్షురాలు తాంతియా కుమారి, సునీల, ఆప్ రాష్ట్ర నాయకులు మణి నాయుడు, సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు వందవాసి నాగరాజు, కె.మోహన్ పాల్గొన్నారు.

ఎంఎ గఫూర్, సిపిఎం

16న జాతీయ లోక్ అదాలత్

- ఉచిత సత్వర సమన్యాయం
- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఐ.కరుణకుమార్

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి కరుణకుమార్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: జాతీయ లోక్ అదాలత్‌ను ఈ నెల 16న నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయసేవా భవనంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లా కేంద్రంతో పాటుగా 13మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేశారు. వివాదాలను సున్నితంగా పరిష్కరించుకోవడానికి ఈ అదాలత్ దోహదపడుతుందన్నారు. రాజ్యాంగం ప్రజలకు కల్పిస్తున్న సమన్యాయం, సామాజిక న్యాయం, సత్వర న్యాయం కోసం సుప్రీంకోర్టు అనేక సందర్భాలలో కక్ష దారులకు సత్వర న్యాయం అందించుటకు లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో వివిధ కోర్టుల్లో సుమారు 60,790వివిధ రకాల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. కోర్టులో వేయని వివాదా కేసులు ఉంటే అవి కూడా ముందస్తు పిటిషన్స్ ఫిర్యాదుగా స్వీకరించి సమన్యాయం అందించుటకు ఈ లోక్ అదాలత్ మంచి పాత్రను పోషిస్తుందన్నారు. జిల్లాలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో న్యాయ మూర్తులు, న్యాయ వాదులు, రెవిన్యూ, పోలీసు, బ్యాంకు అధికారులు, చిట్ ఫండ్ కంపెనీలు, భీమ సంస్థ ప్రతినిధులు, కక్షదారులు పాల్గొని జిల్లాలో ఎక్కువ కేసులు పరిష్కరించి చిత్తూరు జిల్లాను రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉండేలా సహకరించాలని తెలిపారు.

ఆస్తి పన్నుపై వడ్డీ మాఫీ

నగర కమిషనర్

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్ : 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి, ఖాళీ స్థలం పన్నులపై వడ్డీ మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఓ ప్రకటనలో తెలిపారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను బకాయిల మొత్తాన్ని ఒకేసారి చెల్లించిన వారికి వడ్డీ మాఫీ ఉంటుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొందన్నారు. బకాయిల మొత్తాన్ని ఈ నెల 31లోగా చెల్లించిన వారికి వడ్డీ మినహాయింపు ఉంటుందన్నారు. ఇప్పటికే వడ్డీతో కలిపి పన్ను చెల్లించిన వారికి సదరు మాఫీ మొత్తాన్ని భవిష్యత్తులో చెల్లించే పన్నుల్లో సర్దుబాటు చేయనున్నట్లు వివరించారు. వడ్డీ మాఫీ అవకాశాన్ని పన్ను చెల్లింపుదారులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. ఆస్తి, ఖాళీ స్థలం పన్నులను నగరపాలక కార్యాలయంలోని పురసేవా కౌంటర్‌లో గాని, అన్ని వార్డు సచివాలయాలు, వెబ్సైట్ ద్వారా చెల్లించవచ్చని తెలిపారు.

ఆయుధాలు స్వాధీనం చేసుకోండి..

- ఎన్నికల కమిషన్‌కు టిడిపి వినతి

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో లైసెన్సుడ్ ఆయుధాలను స్వాధీనం చేసుకోవాలని టీడీపీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు కోదండయాదవ్, మోహన్‌రాజు మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న సందర్భంగా సెక్షన్ 3.10, 3.11 ప్రకారం ఆయుధాలను స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. రాజకీయ నాయకులకు ఇచ్చిన లైసెన్సులు ఆయుధాలను స్వాధీనం చేసుకొని ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలంటే వెంటనే అధికార పార్టీ నేతల వద్ద ఉన్న లైసెన్స్ ఆయుధాలను వెంటనే పోలీసులు స్వాధీనం చేసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

పరీక్షలు ప్రారంభం.. తొలి రోజు ప్రశాంతం..

ప్రజాశక్తి-సోమల: సోమల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర నాయుడు తెలిపారు. 153మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 136మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని 17మంది గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షల నేపథ్యంలో కళాశాల వద్ద పూర్తిస్థాయిలో పోలీసుల సహకారంతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. రేపు ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

బంగారుపాళ్యం: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు 15మంది గైర్హాజరైనట్లు పరీక్షల ప్రత్యేక అధికారి రవళి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరమునకు 371మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా అందులో 15మంది గైర్హాజరు కాగా 356మంది పరీక్షలు రాశారని పేర్కొన్నారు.

చిత్తూరుడెస్క్: జూనియర్ ఇంటర్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. నగరి మున్సిపల్ పరిధిలో ఇంటర్ విద్యార్థులకు 3పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేయగా ఉదయాన్నే పరీక్షా కేంద్రాల వద్దకు విద్యార్థులు చేరుకున్నారు. తొలిపరీక్ష కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు కేంద్రాల వద్ద బారులు తీరారు. పిల్లలను పరీక్షాకేంద్రానికి పంపి వెనుదిరిగారు. అన్ని కేంద్రాల్లోను పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

నగరిలో

బంగారుపాళ్యంలో

పోలీస్ స్టేషన్ నుంచి ప్రశ్నాపత్రాలను తరలిస్తున్న అధికారులు

ఇదేందయ్యా ఇదీ.. వైర్లు కట్ చేశారే..!

- పరీక్ష ముందు రోజే ఎందుకిలా..?
- కంగుతిన్న అధికారులు, పోలీసులు

ప్రజాశక్తి-వెదురుకుప్పం, కార్వేటినగరం: పొద్దున్నే ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి.. అధికారులంతా హడావుడిగా ఉన్నారు.. ప్రశ్నపత్రాలు ఆయా గదులకు పంపే ప్రయత్నంలో ఉన్నారు.. ఇంకా విద్యార్థుల హాజరుకు సంబంధించి అటెండెన్స్ పనిలో మరికొంత మంది అధ్యాపకులు బిజీబిజీ.. ఇంతలో హడావుడిగా ఓ అధికారి వచ్చిన చెప్పిన మాటలు అక్కడి వారిని కంగుతినేలా చేశాయి. అదేటంటే.. కార్వేటినగరం మండల రాజాకుమారస్వామి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నుంచి ఇంటర్ పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కేంద్రంలో 442మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఆ పాఠశాలకు గతంలోనే అధికారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఉన్నారు. కట్ చేస్తే శుక్రవారం ఉదయం ఆ కెమెరాల వైర్లన్ని కత్తిరింపునకు గురైయ్యాయి. గురువారం రాత్రి సంఘటన జరిగినట్లు గుర్తించిన పరీక్షల నిర్వహణ చీఫ్ స్వరూప స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ ఆవుల వెంకటకృష్ణ పరిశీలించారు. పరీక్ష ముందు రోజే ఎందుకిలా కట్ చేశారని ఒకింత ఆశ్చర్యంగా చూశారు. దేనికీ దర్యాప్తు చేస్తామని ఆయన స్పష్టం చేస్తూ పరీక్షా కేంద్రంపై నిఘా పెంచుతామన్నారు.

కత్తరింపునకు గురైన కెమెరా వైర్లు పరిశీలిస్తున్న ఎస్ఐ

జగన్ 'కృపా'కటాక్షం

- వివాదాలు జయించిన నారాయణస్వామి
- ఎట్టికేలకు జీడీ నెల్లూరు అభ్యర్థిగా ఆయన కుమార్తె పేరు ఖరారు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: జిల్లాలో జీడీ నెల్లూరు నియోజకవర్గం అంటేనే రాజకీయంగా ఒక ప్రత్యేకతను సంతరించుకొంది. హేమహేమీలు ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారు. ప్రస్తుతం ఈ నియోజకవర్గం నుంచే డిప్యూటీ సీఎం నారాయణస్వామి వ్యవహరిస్తున్నారు. ఈయన రెండు సార్లు ఇక్కడ ఎమ్మెల్యేగా గెలుపొందారు. తొలత నుంచి అధికార వైసీపీలో ఈయన సీనియర్ నేత. అయినప్పటికీ సొంతగూటిలో మాజీ ఎంపీ జ్ఞానేంద్రరెడ్డితో ఆయనకు వర్గ విభేదాలున్నాయి. అవి కాస్త 'స్వామి' అభ్యర్థిత్వానికే ఎసరు వచ్చింది. తొలతగా సీటు తారుమారైనా మళ్లీ ఆయనకే దక్కించుకొన్నారు. కాగా వర్గ విభేదాలు, అభ్యర్థి విషయంగా సీఎంతో జరిపిన చర్చల్లో నారాయణస్వామి విన్నపాన్ని పరిగణనలోకి తీసుకున్న సీఎం జగన్ డిప్యూటీ సీఎం కుమార్తె కృపారాణి పేరు ఖరారు చేశారు. దీంతో అధికార వైసీపీ నుంచి జీడీ నెల్లూరు అభ్యర్థి విషయంగా జరుగుతున్న వివాదానికి తెరపడింది.

వర్గ విభేదాలతో తడబడి..

వైసీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ జ్ఞానేంద్రరెడ్డిది జీడీ నెల్లూరు నియోజకవర్గం పెనుమూరు మండలం. కాగా డిప్యూటీ సీఎంకి మాజీ ఎంపీకి మధ్య వర్గ విభేదాలు పార్టీ తారాస్థాయికి చేరుకున్నాయి. నారాయణస్వామికి సీటు కేటాయిస్తే ఎట్టిపరిస్థితిల్లో ఓడించి తీరుతామని

జ్ఞానేంద్రరెడ్డి భీష్మించికూర్చున్నారు. మరొకరిని అభ్యర్థిగా ప్రకటిస్తే గెలిపించుకొని వస్తామని నేరుగానే తెగేసి చెప్పారు. దీంతో అధికార పార్టీ నారాయణస్వామి విషయంలో కాస్త ఆలోచనలో పడింది. తొలతగా ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో ఎంపీ రెడ్డెప్పను జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా నారాయణస్వామిని చిత్తూరు ఎంపీ అభ్యర్థిగా ప్రకటించింది. మళ్లీ ఆ ప్రకటనను ఉపసంహరించుకొని ఇరువురిని యథాస్థానాల్లో ఇన్‌ఛార్జ్‌లుగా ప్రకటిస్తూ పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది.

కుప్పం పర్యటనతో 'కృపా'కు కటాక్షం..

ఇటీవల సీఎం వైఎస్ జగన్ కుప్పం నియోజకవర్గ పర్యటన సందర్భంగా జీడీ నెల్లూరు అభ్యర్థి, వర్గ విభేదాలకు చెక్ పెట్టారని కేడర్‌లో చర్చ. అందులో భాగంగానే ఇరువర్గాల సమన్వయంతో పాటు నారాయణస్వామి విన్నపం మేరకు ఆయన కుమార్తె కృపాలక్ష్మి పేరును ఖరారు చేశారు. దీంతో దాదాపుగా ఆ నియోజకవర్గంలోని అధికారపార్టీ విభేదాలకు చెక్‌పడినట్లే తెలుస్తోంది. కాగా తన కుమార్తెను నియోజకవర్గంలో అభ్యర్థిగా పరిచయం చేస్తూ ఇప్పటికే నారాయణస్వామి కార్యక్రమాలు చేపడుతున్నారు. తొలత నుంచి కృపాలక్ష్మికి సీటు కేటాయించాలని ఆశిస్తున్న నారాయణస్వామి వర్గ శ్రేణులు సంబరాల్లో మునిగి తేలుతున్నారు. ఇదిలా ఉండగా ఆమె పేరు ఖరారైనప్పటి నుంచి ఎక్కడా వ్యతిరేకంగా ప్రకటనలూ రాకపోవడం గమనార్హం.

నమ్మకాన్ని వమ్ము చేయను..

సీఎం జగనన్న మా నాన్న(నారాయణస్వామి)పై ఉన్న అభిమానంతో అభ్యర్థిగా ప్రకటించారు. ఆయన నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయను. ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తారని మనస్ఫూర్తిగా నమ్ముతున్నా. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా. నాకూ ఓ అవకాశం ఇవ్వాలని ప్రజలకు నా అభ్యర్థన.

- కృపాలక్ష్మి, వైసీపీ జీడీ నెల్లూరు నియోజకవర్గ సమన్వయకర్త

అవకాశమివ్వండి.. అభివృద్ధి ఏంటో చూపిస్తా..:థామస్



ఇంటింటి ప్రచారంలో డాక్టర్ థామస్

ప్రజాశక్తి-వెదురుకుప్పం, గంగాధరనెల్లూరు: జీడీ నెల్లూరు ప్రజలు ఒక అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి ఎంటో చేసి చూపిస్తానని టీడీపీ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ కోరారు. శుక్రవారం మండలంలోని చెర్లోపల్లి హరిజనవాడ, తానా క్రాస్, ఎన్‌టీఆర్ కాలనీ, ఎల్లమ్మరాజుపల్లి, మిట్ట హరిజనవాడ, పెద్దకాలువ పంచాయతీలలో 'మన ఇంటికి.. మన థామస్' కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమైయ్యారు. మండల పార్టీ అధ్యక్షులు స్వామిదాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ థామస్ ఇంటింటికీ వెళ్లి టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. జీడీ నెల్లూరు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజాసేవకు విశేష కృషి చేస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాగా ఇంటింటి పర్యటనలో ఆయనకు మహిళలు మంగళహారతులు పట్టారు. ఆయన వెంట తెలుగుతమ్ముళ్లు భారీ సంఖ్యలో నడిచారు. కార్యక్రమంలో శ్రీధర్‌యాదవ్, శరవణకుమార్, సునీల్, దీపక్, బాబురెడ్డి, రాంబాబురెడ్డి, వెంకటేష్, గుండయ్య, దేవరాజులు, లోకమ్మ, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యమే లక్ష్యం

ప్రజాశక్తి-సోమల: పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వైద్యాధికారి సోమశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కామిరెడ్డివారిపల్లి పంచాయతీలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరాన్ని ఏర్పాటు చేసి స్థానికులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు పుష్పకుమారి, విజయలక్ష్మి, నరసింహులు, నాయకులు అమాస మోహన్, ఎంపీడీవో వరప్రసాద్, ఎంపిహెచ్‌ఈవో కుమార, వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల ప్రవేశానికి దరఖాస్తులు

ప్రజాశక్తి-శాంతిపురం: ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశం పొందేందుకు ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఎండికెవి లత ఓ ప్రకటనలో తెలిపారు. ఓసీ, బీసీ కేటగిరీకి చెందిన వారు రూ.150, ఎస్సీ, ఎస్టీకి చెందిన వారు రూ.75చొప్పున ఆన్‌లైన్ ద్వారా చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. కాగా ఈ నెల 31లోపు దరఖాస్తులు పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. www.cse.ap.gov.in, apms.ap.gov.inలో సంప్రదించాల్సి ఉంటుందన్నారు. ఏప్రిల్ 21న ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేస్తామన్నారు. పూర్తి వివరాలకు పాఠశాలను సందర్శించాలన్నారు.

పంట నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-సోమల: ప్రతి రైతూ ఈ–పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ తెలిపారు. పంట నమోదుకు సంబంధించి మండలంలోని 13ఆర్‌బీకే కేంద్రాల్లో వివరాలను ప్రదర్శించడం జరుగుతుందని అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు. కాగా మండలంలో 1259మంది రైతులు 2142 ఎకరాలకు పంట నమోదు చేసుకున్నట్లు ఆయన ఈ సందర్భంగా శుక్రవారం వివరించారు.

వేలం పాటలో రూ.32వేల ఆదాయం

ప్రజాశక్తి-సోమల: మండలంలోని అన్నెమ్మగారిపల్లె పంచాయతీలోని నాలుగు చేపల చెరువులకు శుక్రవారం సర్పంచ్ వనజమ్మ ఆధ్వర్యంలో అధికారులు వేలం పాట నిర్వహించారు. వేలం పాటలో నాలుగు చెరువులకు గానూ పంచాయతీకి రూ.32,200ఆదాయం వచ్చిందని కార్యదర్శి మసూద, లలితకుమారి తెలిపారు.

అన్నదానం

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: తమిళనాడు సీఎం స్టాలిన్ జన్మదిన వేడుకలను నగరి పట్టణంలోని డీఎంకే పార్టీ నాయకులు శుక్రవారం మున్సిపల్ పరిధి పుదుపేటలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు పేదలకు అన్నదానం చేశారు. స్టాలిన్‌తో వారికున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

ఎస్ఐ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - వెదురుకుప్పం: వెదురుకుప్పం ఎస్ఐగా శుక్రవారం వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న రమేష్‌బాబు ఐరాలకు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన నూతన ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తానన్నారు.

కార్వేటినగరం ఎస్ఐగా వెంకటకృష్ణ

ప్రజాశక్తి - కార్వేటినగరం: కార్వేటినగరం ఎస్ఐగా శుక్రవారం వెంకటకృష్ణ బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు వీఆర్‌ను బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ దస్తగిరి సీఐగా ఉద్యోగోన్నతిపై వెళ్లారు. పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించడంతో పాటు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూస్తానని నూతన ఎస్ఐ తెలిపారు.

యాదమరి ఎస్ఐగా రామాంజనేయులు

ప్రజాశక్తి-యాదమరి: యాదమరి ఎస్ఐగా శుక్రవారం రామాంజనేయులు బాధ్యతలు స్వీకరించారు. ఈయన గంగాధరనెల్లూరు నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ మునస్వామి ఉద్యోగోన్నతిపై వెళ్లారు.

సీఎం జగన్‌ను ప్రజలు ఆదరిస్తున్నారు: సునీల్

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆదరిస్తున్నారని వైసీపీ పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కట్టప్పగారిపల్లి పంచాయతీలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధిని వివరస్తూ ఇంటింటికీ వెళ్లి మరో సారి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు దత్తురెడ్డి, నాయకులు సాంబయ్య, మార్కొండ, కిషోర్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

'పల్స్ పోలియో'ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: ఈ నెల 3న ఆదివారం నిర్వహించబోయే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ ప్రవీణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జీడీ నెల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియోపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొని ర్యాలీ చేపట్టారు.

సదుం: పల్స్ పోలియోను విజయవంతం చేయాలని చెరుకువారిపల్లి పిహెచ్‌సీ వైద్యులు గిరీష కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివారం సదుంలోని అన్ని కేంద్రాల్లో ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

కొలమాసనపల్లిలో దాహం..దాహం

నీళ్లు రాక ఖాళీగా ఉన్న ట్యాప్

ప్రజాశక్తి-పలమనేరు: మండలంలోని మేజర్ పంచాయతీ కొలమాసనపల్లి ఎస్సీ కాలనీలో గత 7 రోజులుగా తాగునీరు అందడం లేదని ఆ గ్రామస్తులు తెలిపారు. 95కు పైగా నివాస గృహాలు, వెయ్యిమంది జనాభా ఉన్న కాలనీలో 7రోజులుగా నీరు రాక అవస్థలు పడుతున్నా ఒక్కరూ పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికే తాగునీటి సమస్యపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి స్పందన లేకపోవడం శోచనీయమని వాపోయారు. కనీస నీటి సౌకర్యం తీర్చలేని పాలకులు ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి సమస్య తీర్చకుంటే సచివాలయం వద్ద ఖాళీ బిందెలతో ఆందోళన చేపడతామని ఆ కాలనీ వాసులు మునిరత్నం, భూలక్ష్మీ, చిన్నక్క, జయమ్మ, గంగోజిలు ఈ సందర్భంగా హెచ్చరించారు.

కబ్జా కోరులపై రెవెన్యూ కొరడా..

- ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: అక్రమంగా ప్రభుత్వ భూమిలోకి ప్రవేశించి కబ్జాకు పాల్పడుతున్న అక్రమార్కులపై రెవెన్యూ అధికారులు కొరడా ఝుళిపించారు. వివరాల్లోకెలితే.. మండలంలోని శెట్టిపల్లి రెవెన్యూ పరిధిలోని భూములు రహదారి పక్కనే ఉండడంతో లక్కనపల్లికి, పెద్దపురం గ్రామానికి చెందిన కొంతమంది భూ కబ్జాకు యత్నించారు. దౌర్జన్యంగా ఆ స్థలంలో మట్టితోలి చదును చేసే కార్యక్రమాన్ని షురూ చేశారు. దీంతో సమాచారం అందుకున్న రెవెన్యూ గ్రామ అధికారి వెంకటేష్, గ్రామ సర్వేయర్, వీఆర్‌ఏ, కానిస్టబుల్‌తో కలిసి అక్కడకు చేరుకొని పరిశీలించారు. ఆ స్థలం రస్తా పరంబోకిగా ఉన్న ప్రభుత్వ భూమి అని గుర్తించారు. కాగా అక్కడ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఆ స్థలంలోకి ప్రవేశిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

వైసీపీ రాక్షసపాలన అంతమవ్వడం ఖాయం: టీడీపీ

ప్రజాశక్తి-రామకుప్పం: రాష్ట్రంలో వైసీపీ రాక్షసపాలన అంతమవ్వడం ఖాయమని టీడీపీ, జనసేన కూటమి అధికారాన్ని చేపడుతాయని టీడీపీ నేతలు మునస్వామి, ఆనంద్‌రెడ్డి, ఆంజనేయరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం రామకుప్పంలో జరిగిన గ్రామ వికాస సమావేశంలో వారు మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్ల వైసిపి పాలనలో అరాచకం, అవినీతి, దౌర్జన్యం రాజ్యమేలిందన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఏ క్షణం ఏ ఉపద్రవం వస్తుందోనని భయం భయంగా బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితులను గుర్తించి యువనేత నారా లోకేష్ యువగళం పేరిట పాదయాత్ర చేపట్టి ప్రజల్లో భరోసా నింపారనీ, అదేవిధంగా చంద్రబాబు ఇదేం కర్మ మన రాష్ట్రానికి సమావేశాలతో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు. ప్రజల కష్టాలను గుర్తించి సూపర్ సిక్స్ కార్యక్రమాలను ప్రకటించారన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబును కుప్పంలో లక్ష మెజారిటీతో గెలిపించుకునేలా కార్యకర్తలు, నేతలు ప్రజల్లో ముమ్మైకమై కృషి చేయాలన్నారు. సమావేశంలో నరసింహులు, పత్రా నారాయణ, చలపతి, రామమూర్తి, సీతాపతి, సుబ్రీ, విజయ్ రెడ్డి, విశ్వనాథ్, వెంకటరమణ, వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - పలమనేరు: పట్టణంలోని కొత్తపేటలో శుక్రవారం మాజీ మంత్రి అమరనాథరెడ్డి 'బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని ఎల్‌బీ నగర్, రంగాపురం, ఎంసీ పాళ్యం, ఎద్దుల సంత వీధి, గంగమ్మగుడి వీధి, బలరాంశెట్టి వీధి, ఎంబీటీ రోడ్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కరపత్రాలను అందజేశారు. రంగాపురం వాసులు మాజీ మంత్రిని చాక్లెట్‌తో తయారు చేసిన గజమాలతో స్వాగతం పలికారు. అక్కడ ఆయన టీడీపీ పార్టీ జెండా ఆవిష్కరించి ప్రసంగించారు.

డాక్టరేట్ పొందడం సంతోషదాయకం: శేషాద్రి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: జర్మనీ యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ పొందినట్టు గ్రేడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శేషాద్రి తెలిపారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ మండలంలో గత 20 సంవత్సరాలుగా చేసిన పలు సేవా కార్యక్రమాలు గుర్తించి న్యూ ఢిల్లీలోని కన్స్టిట్యూషన్ క్లబ్ అఫ్ ఇండియా సెమినార్ హాల్ నందు హెసేన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ జర్మనీ వారు డాక్టర్.ఎస్ శేషాద్రి హానరీస్ కాసా డాక్టరేట్ అవార్డు డెల్గేట్స్ గెస్ట్స్ ప్రదీప్ కత్రి ఢిల్లీ డీఎస్పీ, ప్రొఫెసర్ జ్యోస్నా, పరియన్ సోరియన్ డైరెక్టర్ ఫ్రమ్ జర్మనీ యూనివర్సిటీ, ఆర్గనైజర్ అభిషేక్ జీ, గెస్ట్స్ ఫ్రమ్ ఢిల్లీ వారి ద్వారా డాక్టరేట్ అవార్డు, జర్మనీ యూనివర్సిటీ డాక్టరేట్ సర్టిఫికెట్, అందుకోవడం జరిగింది అన్నారు. డాక్టరేట్ రావడం పట్ల సంతోషంగా ఉందన్నారు.

పండ్లతోట పెంపకానికి అత్యధిక ప్రాధాన్యత

- పలు ఉపాధి పనుల తనిఖీలు చేపట్టిన ఉపాధి పీడీ రాజశేఖర్

ప్రజాశక్తి-యాదమరి: ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతు పొలాల్లో పండ్ల తోటల పెంపకానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు ఉపాధి పీడీ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం మండలంలోని 14కండ్రిగ పంచాయతీలో నూతనంగా ఉపాధి కూలీలు చేపడుతున్న ఫారం పాండు పనులను ఆయన తనిఖీ చేశారు. పండ్ల తోటల పెంపకంపై ఎక్కువ మంది రైతులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పలు రికార్డులు పరిశీలించారు. జరిగిన పనులు, అక్కడ ఉన్న మస్టర్లకు సంబంధించిన వివరాలను ఆరాదీశారు. పారదర్శకంగా పనులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. పనులకు సంబంధించిన రికార్డులను పక్కాగా నిర్వహించాలని సలహా ఇచ్చారు. నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించేందుకు ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపిఓ బాల, ఈసీ రమ్య, టెక్నికల్ అసిస్టెంట్ మధు, దేవరాజులు, సిఓలు మహేశ్వరి, రేవతి, ఫీల్డ్ అసిస్టెంట్లు దినేష్, రమేష పాల్గొన్నారు.

పంట తెగుళ్లు నివారించాలి: మురళీకృష్ణ

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: పంటల్లో ఏర్పడే తెగుళ్ల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ సూచించారు. శుక్రవారం మండలంలోని తిమ్మోజిపల్లి ఆర్‌బీకేలో ఆత్మ వారి ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ పద్ధతులపై పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ సస్యరక్షణపై టోల్ ఫ్రీ నెంబర్ 155251కు సంప్రదించాలన్నారు. పంట తెగుళ్లకు సంబంధించి తగు మందులు పిచికారి చేసేందుకు తగు సమాచారం తెలుసుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రామచంద్రారెడి, ఆత్మ డిపిడి రత్నప్రసాద్, ఏడిఏ లక్ష్మీదేవి, మండల వ్యవసాయధికారి చిట్టిబాబు, విస్తరణధికారి సాధరయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ గోప్యతను కాపాడుకోవడానికే ఓటు

ప్రజాశక్తి-పుంగనూరు: రాజకీయ గోప్యతను కాపాడుకోవడానికి ఓటు ఉపయోగపడుతుందని ఈ విషయాన్ని విద్యార్థులు అవగాహన చేసుకోవాలని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ అయూబ్‌ఖాన్ అన్నారు. పట్టణంలోని ఎంసివి డిగ్రీ కళాశాల ఆవరణంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ అధ్యక్షతన డిగ్రీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. డా.అయుబ్ ఖాన్ మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. నేటి పౌరులే రేపటి నవ సమాజ నిర్మాణానికి, అభివృద్ధికి మార్గదర్శకులని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలన్నారు. అనంతరం వారి దగ్గర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిపిఎస్ఎస్ డైరెక్టర్ శ్రీనివాసులు, ట్రస్ట్ సభ్యులు నాగరాజ, భద్రయ్య, శ్రీనివాస్, రేణుక పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొదటి ఓటును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరూ మొదటి ఓటును వినియోగించుకోవాలని తెలుగునాడు విద్యార్థి సమైక్య చిత్తూరు నియోజకవర్గం అధ్యక్షుడు ప్రభుతేజ అన్నారు. శుక్రవారం ఎస్‌వీ ఆర్ట్స్, విసిఆర్ డిగ్రీ కాలేజీల్లో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు పునాది రాయిగా భావించి సరైన నాయకత్వా న్ని ఎన్నుకోవాల్సిన బాధ్యత ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరిపై ఉంద న్నారు. కార్యక్రమంలో యువ నాయకులు గిరి, గౌస్, యశ్వంత్, మహిళా నాయకురాలు ప్రియాంక, గౌరీ పాల్గొన్నారు.

హత్య కేసు ఛేదించిన పోలీసులు

- ఇద్దరి నిందితులకు రిమాండ్

విలేకరులకు కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండల పరిధిలోని పెద్ద కాలువ పంచాయతీ చెర్లోపల్లి వద్ద ఈనెల 26న రాత్రి గుర్తు తెలియని వ్యక్తి హత్యగావించబడ్డాడు. ఈ హత్య కేసును గంటల వ్యవధిలో పోలీసులు ఛేదించారు. ఈ కేసుకు సంబంధించి డిఎస్పి రాజగోపాల్ రెడ్డి గంగాధర్ నెల్లూరు పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బెంగళూరుకు చెందిన మురుగన్(47)ను అతని స్నేహితులు నాగరాజు, బాలాజీ ఇద్దరూ కలిసి ముందస్తు ప్రణాళిక ప్రకారం మద్యం సేవించి హత్య చేశారని తెలిపారు. మురుగన్, నాగరాజు, బాలాజీ ముగ్గురు స్నేహితులని, మురుగన్, నాగరాజు దగ్గర రూ.40వేలు అప్పు తీసుకున్నాడని, తిరిగి చెల్లించమని అడిగే క్రమంలో నాగరాజు భార్యపై అసభ్య పదజాలంతో మాట్లాడటం వలన మురుగన్‌పై కక్ష పెంచుకొని అతన్ని చంపాలి అని నిర్ణయించుకున్నాడని, తన స్నేహితుడైన బాలాజీ సహాయం కోరి పథకం పన్ని చంపాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. తద్వారా బెంగళూరు నుండి మురుగన్ నాగరాజు, బాలాజీ చిత్తూరు తిరుత్తని రోడ్డు పక్కన గల సుధాకర నాయుడు బీడు భూమి కొచ్చి మృతుడితో కలిసి మద్యం సేవించి మృతుడు మద్యం మత్తులో ఉండగా అతని ముందే తెచ్చుకున్న సుత్తితో మృతి తలపై ముఖంపై విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేసినాడు అని నిర్ధారించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా నాగరాజు, బాలాజీ చెన్నై బెంగళూరు హైవే పక్కన బాలా త్రిపుర సుందరి కళ్యాణ మండపం వద్ద అనుమానస్పదంగా ఉండగా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ కేసును గంగాధర నెల్లూరు సిఐ శంకర్, తాలూకా సిఐ కుళ్లాయప్ప, ఎస్ఐలు రామాంజనేయులు, ఉమామహేశ్వర్‌రెడ్డి, సుబ్బమ్మ, ఐడి పార్టీ సిబ్బంది సుధాకర్, రాజ్‌కుమార్ ఛేదించారని తెలిపారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-సోమల: ఐచర్ లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి మండలంలోని కందూరులో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. సోమల–కలికిరి ప్రధాన రహదారిపై కోళ్ల లోడ్‌తో వస్తున్న ఐచర్ లారీ అదే గ్రామానికి చెందిన మణి(40) సొంత పనులపై బైక్‌లో వెళుతుండగా లారీ ఢీకొంది. దీంతో మణికి తీవ్ర గాయాలైయ్యాయి. అక్కడి స్థానికులు అతన్ని హుటాహుటిన కలికిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు సమాచారం. కాగా కేసు విషయంగా పోలీసుల నుంచి సమాచారం తెలియరాలేదు.

మాదిగ అమరులకు అశ్రునివాళి

నివాళులర్పిస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

ప్రజాశక్తి-సోమల: గత 30ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న ఎంఆర్‌పీఎస్ ఉద్యమంలో అసువులు బాసిన పలువురు మాదిగలకు సోమల బస్టాండ్ కూడలి నందు శుక్రవారం మండల కార్యవర్గ సభ్యులు ఘన నివాళి అర్పించారు. ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి మురళి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు మాదిగలు పాల్గొన్నారు. ప్రభుకుమార్, ప్రకాష్, మొగిలిశ్వర, లక్ష్మీపతి, శుభకర్, వెంకటరమణ, లక్ష్మీ దేవమ్మ, మణి తదితరులు పాల్గొన్నారు.

దౌర్జన్యంగా బోరు వేశారని ఫిర్యాదు

చెరువు పక్కన వేసిన బోరు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని బేలుపల్లి పంచాయతీ ఆకుల కొత్తూరు సమీపంలోని నాయునిచెరువు వద్ద దౌర్జన్యంగా బోరు వేశారని ఆ గ్రామస్తులు మండల డిప్యూటీ తహశీల్దార్‌కి ఫిర్యాదు చేశారు. కాగా ముందస్తు అనుమతులు లేకుండా పక్కనే ఉన్న గ్రామస్తులపై అదే గ్రామానికి చెందిన జగన్నాథం దౌర్జన్యంగా బోరు వేశారన్నారు. ఈ ప్రాంతాన్ని డ్రైలాండ్‌గా గుర్తించినా మళ్లీ ఇలా చేస్తుండడంతో స్థానిక రెవెన్యూ సిబ్బంది పట్టించుకోవడం లేదని చెప్పారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి న్యాయం చేయాలని డీటీని కోరారు. ఈ విషయంపై డీటీ మాట్లాడుతూ ఉన్నతాధికారులకు నివేదించి తగు చర్యలు చేపడతామన్నారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: బంగారుపాళ్యం పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం డీఎస్పీ మహేశ్వరరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్ష కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు చేపట్టామన్నారు. అదేవిధంగా ఎన్నికలకు సంబంధించి ఆయన మాట్లాడుతూ మండలంలోని 65పోలింగ్ కేంద్రాలు ఉండగా 12కేంద్రాలను సమస్యాత్మకంగా గుర్తించినట్లు తెలిపారు. కాగా రౌడీషీట్, ఆకతాయిలు, ఇప్పటికే కేసులు ఉన్న వారిని బైండోవర్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిపేందుకు అందరూ సహకరించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో సిఐ నాగరాజు, ఏఎస్ఐ మల్లప్ప, మమత తదితరులు పాల్గొన్నారు.

'కుప్పం రెస్కోలో నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగ అవకాశాలు'

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్: చిత్తూరు జిల్లా కుప్పంలోని రెస్కో సంస్థలో ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వడంలోనూ ఉద్యోగాలు కల్పించడంలోనూ రెస్కో పాలక వర్గం నిభందనలు గాలికి వదలడం ప్రజాస్వామ్య విరుద్ధమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు విమర్శించారు. అక్కడ సీనియార్టీని తుంగలో తొక్కి చదువుకున్న అర్హతలను కాదని అర్హత లేకపోయినా అధికార పార్టీ పలుకుబడితో, రాజకీయ నాయకుల అండదండలతో ఉద్యోగానికి తగ్గట్టు చదువు ఉండాలని నిబంధనలో ఉన్నప్పటికీ నిబంధనలను ఉల్లగించి అర్హత లేని వారికి ఉద్యోగానికి తగ్గట్టు చదువు లేకపోయినా సీనియార్టీ లేకపోయినా అలాంటి వారికి రేస్కోలో ఉద్యోగం కల్పించడం సరైనది కాదని పేర్కొన్నారు.

IV COURT
BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT CHENNAI
MCOP NO.4403 OF 2023

Lekkala Revanth Kumar ...Petitioner
Vs
1.T.Ramachandraiah
2. ICICI Lombard General Insurance, Co.Ltd ...Respondents

To
T.Ramachandraiah,
No.4-53, Kakavedu,
Nagari, Chittoor Dist,
Andhra Pradesh - 517 590.

Take notice that the above case is posted to 08.04.2024 at 10:30am Before the Hon'ble IVrd Judge of Small causes Court, Chennai for your apperance, in person or through pleader, without fail otherwise the matter will be decided in your absence.

Sd. L.MOHAN RAO
Advocate
Chennai
Counsel for the Petitioner

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE COURT, PUTTUR
I.A.NO.683/2023
O.S.NO.195/2014

Between
State Bank of India, Nagari, Branch,
Rep.by Branch Manager, Nagari Town. ...Plaintiff/Petitioner
And
1. P.Rajasekhar and others ...Respondents /Defendants.

NOTICE TO RESPONDENTS 1 TO 3 BY PUBLCATION

To
1.P. Rajasekhar, S/o. P.Raghavulu Naidu, Telugu Pandit,
2. P.Nooshitha (Minor) D/o. P.Rajasekhar
3. P.Boodheeswar (Minor) S/o. P.Rajasekhar
2 & 3 respondents are minors represented by their father P.Rajasekhar, as guardian. All are residing at Kakavedu Village, Nagari Mandal, Chittoor District. ... Respondents 1 to 3

Sirs,
Please take notice that the petitioner's bank has filed the above petition in I.A.No.683/2023 for passing of final Decree in pursuance of the preliminary Decree dated 20-12-2021 in the above suit. The above I.A.No.683/2023 is posted for the appearance of 1 to 3 respondents on 12-03-2024 at 10.30 AM before this Hon'ble Court either in person or through Advocate and file your objections if any. Otherwise the matter will be decided exparte as against you. This is order of this Hon'ble Court.

Advocte for the Petitioner/Plaintiff
V.Udhayakumar, B.Com. B.L.,
Advocate
Cell: 9000858936